క్లుప్తంగా

కూరగాయల విత్తనాల సేకరణ



సేకరించిన విత్తనాలతో శాస్త్రవేత్తలు

ఇంద్రవెల్లి: శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం కూరగాయ విత్తనాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ నిఖిల్, డాక్టర్ సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయలతోపాటు గుమ్మడి కాయ, సోర కాయ, దోసకాయ, వివిధ రకాల పండ్ల విత్తనాలు సేకరించనున్నట్లు తెలిపారు. సేకరించిన విత్తనాలను యూనివర్సిటీలో పరిశోధనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. జీవ వైవిధ్యమండలి జిల్లా కోఆర్డినేటర్ సోన్‌కాంబ్లే గోపినాథ్, ఈవో సంజీవ్‌రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పురస్కారాలకు ఎంపికైన చిన్నారులకు సన్మానం



చిన్నారులను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

ఆదిలాబాద్: రిఫ్లెక్షన్స్ గురు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన శాస్త్రీయ నృత్యపోటీల్లో ఆదిలాబాద్ బాలకేంద్రం చిన్నారులు ప్రతిభ కనబర్చారు. సబ్ జూనియర్ విభాగంలో కొంకటి ఇతీక్ష, జూనియర్ విభాగంలో సంజన, సమీక్ష, వామిక, సన్నిధి, జాహ్నవి కళాశక్తి పురస్కారానికి ఎంపికయ్యారు. బాలకేంద్రం తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వారిని సన్మానించారు. నృత్య శిక్షకుడు, బాలకేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

'బండి'ని కలసిన మున్నూరు కాపు సంఘం నాయకులు



సంజయ్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ డివిజన్ మున్నూరు కాపు భవన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేయాలని సంఘం నాయకులు కోరారు. కేంద్ర హోంసహాయశాఖ మంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. సంఘం నాయకులు బోడ్డు కిరణ్ కుమార్ పటేల్, జీవన్ పటేల్, ఉస్కెమొల్ల దేవిదాస్ పటేల్ తదితరులు ఉన్నారు.

ఎంపీ పరామర్శ



పరామర్శిస్తున్న ఎంపీ నగేశ్

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి చెందిన ఇందూరి శ్రీహరి అనారోగ్యంతో, భగత్ వినోద్, పడిపెలి పోతన్న గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ గోడం నగేశ్ మంగళవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, బీజేపీ మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, అల్కే గణేశ్, కొత్త శంకర్, చట్ల సుఖ్‌దేవ్, రాజేశ్వర్, సుభాష్, నానం రమణ, సూది నందిని ర్సయ్య, కానిందే ఉద్ధవ్ ఉన్నారు.

భవన అనుమతి దరఖాస్తును తిరస్కరించాలి

కైలాస్‌నగర్: జిల్లాకేంద్రంలోని తమ సంఘ భవన స్థలాన్ని ఆక్రమించి తప్పుడు ధ్రువీకరణపత్రాలతో భవన నిర్మాణ కోసం చేసిన దరఖాస్తును తిరస్కరించాలని తాలుకా మున్నూరుకాపు సంఘ బాధ్యులు కోరారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రాలు అందజేశారు. సంఘం నాయకులు, పులువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల నిర్వహణకు విరాళం

బోథ్: మండలంలోని కరత్వాడ గ్రామంలో బతుకమ్మ వేడుకల నిర్వహణకు మండల కేంద్రానికి చెందిన మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎలుక రాజు రూ.3 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయన్ను సన్మానించారు.

ఈ గ్రామాలు..కొలువులకు చిరునామా

- బోథ్ మండలం నుంచి అత్యధికంగా టీచర్ ఉద్యోగాలు
- ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు

బోథ్: ఆ గ్రామాలు ఉద్యోగాలకు చిరునామాగా మారాయి. రాష్ట్రప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఉపాధ్యాయ ఉద్యోగాల ఎంపిక జాబితాలో బోథ్ మండలం నుంచి అత్యధికంగా కొలువులు సాధించారు. బోథ్, సొనాల, కౌఠ(బి), పొచ్చెర, ధన్నూర్(బి) తదితర గ్రామాల నుంచి కొలువులు కొట్టారు. ఈ పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయ వృత్తే లక్ష్యంగా, మరికొందరు తమ ఆర్థిక పరిస్థితులు, తల్లిదండ్రుల కష్టం చూసి పట్టుదలగా చదివి కొలువులు కొట్టారు. మండలంలో టీచర్ కొలువులు సాధించిన మొత్తం 36 మందికి గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

బోథ్‌లో..

బోథ్‌లో 12 మంది టీచర్ ఉద్యోగాలు సాధించారు. 10 మంది ఎస్జీటీకి, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. స్కూల్ అసిస్టెంట్‌లో డొంగరి వంశీ కృష్ణ(మ్యాథ్స్), వుసికెల గంగాధర్(సోషల్)లు ఉద్యోగాలు సాధించారు. ఎస్జీటీలో ఉద్యోగాలు సాధించిన వారిలో బోనగిరి సారిక, సబ్బని సింధూజ, అల్లాడి అజయ్, కుంట శ్రావ్యరాణి, షేక్ సుమేర్ పాషా, అనుముల దయాకర్, సబ్బని కిశోర్, మనిపూరి సౌమ్య, వినయ్, ముస్కాన్ ఉన్నారు.

సొనాలలో..

సొనాలలో మొత్తం 9 మంది టీచర్ కొలువులు సాధించారు. ఇందులో ఒకరు స్కూల్ అసిస్టెంట్ ఉండగా, ఒకరు లాంగ్వేజ్ పండిత్, ఏడుగురు ఎస్జీటీలో ఉద్యోగం సాధించారు. స్కూల్ అసిస్టెంట్‌గా నిగ పూర్ణ చందర్‌రెడ్డి(బయో సైన్స్), యాల్ల చంద్ర మోహన్‌రెడ్డి(లాంగ్వేజ్ పండిత్), ఎస్జీటీ ఉద్యోగానికి చిలువేరి శ్రీలక్ష్మి, మంగళంపల్లి సుష్మ, గాజుల స్వామిచరణ్, ఆకుల హరికిరణ్, రామాయి రణధీర్, బత్తుల ప్రతిభ, నేహాఫరా ఎంపికయ్యారు. వీరందరూ జెడ్పీ సెకండరీ పాఠశాలలో చదివారు.

కౌఠ(బి)లో..

కౌఠ(బి) నుంచి ఐదుగురు..స్కూల్ అసిస్టెంట్‌లో నలుగురు, ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్‌లో ఒకరు ఉద్యోగాలు పొందారు. స్కూల్ అసిస్టెంట్ విభాగంలో అధితి(ఇంగ్లిష్), చందన (మ్యాథ్స్), రజిత (బయోసైన్స్), సురేష్(తెలుగు) ఉద్యోగాలు సాధించగా, జి.మహేందర్(ఎస్జీటీ–స్పెషల్ ఎడ్యుకేషన్)లో ఉద్యోగం సాధించారు.

ధన్నూర్(బి)లో..

ధన్నూర్(బి) గ్రామం నుంచి ముగ్గురు.. సీహెచ్. చంద్రకాంత్(స్కూల్ అసిస్టెంట్, సోషల్), ఎస్జీటీలో రాంబత్తుల రాజశ్రీ, ఆరేటి అలేఖ్య ఉన్నారు.

పొచ్చెరలో..

పొచ్చెర నుంచి నలుగురు.. కడికుంట ప్రవీణ్ కుమార్(తెలుగు పండిట్), ఎస్జీటీలో ప్రియాంకరెడ్డి, చిలుకూరి కావ్యరెడ్డి, గడ్డం అంజలిరెడ్డి ఉద్యోగాలు పొందారు.



బోథ్ గ్రామం

నలుగురు వడూర్ వాసులకు కొలువులు



ద్యావంత్ సుమన్



చొక్కపెల్లి శివకృష్ణ



రామగిరి చంద్రశేఖర్



ఆదుముళ్ల విద్యాసాగర్

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఉపాధ్యాయ కొలువులకు ఎంపికయ్యారు. ద్యావంత్ సుమన్, చొక్కపెల్లి శివకృష్ణ, రామగిరి చంద్రశేఖర్, ఆదుముళ్ల విద్యాసాగర్‌లు టీచర్లుగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని సత్కరించారు.

అమ్మానాన్నలే ఆదర్శం



తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. నాన్న డొంగరి గంగారం, అమ్మ విజయలక్ష్మి. వారి లక్ష్యం నేను ఉపాధ్యాయుడి కావాలని కోరిక. అమ్మ 2019లో అనారోగ్యంతో మృతిచెందడంతో మానసికంగా కుంగిపోయాను. తల్లిదండ్రుల కోరికతో పట్టుదలతో చదివాను. స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో జిల్లాస్థాయి 7వ ర్యాంకు సాధించాను. ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయ్యాను.

– డొంగరి వంశీకృష్ణ, స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్), బోథ్

పట్టుదలతో చదివాను



ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలని చిన్ననాటి నుంచి ఉండేది. నాన్న ప్రోత్సాహంతో డీఈడీ పూర్తి చేశాను. మొదటిసారిగా డీఎస్సీ రాశాను. పట్టుదలతో చదివాను. ఉద్యోగం రావడం ఆనందంగా ఉంది. విద్యార్థులకు పాఠాలు బోధించి, వారికి ఉన్నతస్థానంలో నిలపాలన్నదే నా లక్ష్యం.

– చిలువేరి శ్రీలక్ష్మి, ఎస్జీటీ, సొనాల

దసరా ఏర్పాట్లు షురూ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో ఈనెల 12న నిర్వహించనున్న విజయదశమి వేడుకలకు హిందూ బంధువులు తరలిరావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. స్థానిక దసరా మైదానంలో వేడుకల ఏర్పాట్ల పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా మహోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. పండుగ రోజున పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి శోభాయాత్రగా వచ్చి, ఇక్కడ రావణ దహన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. ఈ సారి కూడా వేడుకలు విజయవంతం అయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు భరత్, రఘుపతి, ప్రవీణ్, కృష్ణ యాదవ్, హిందూ సమాజ ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమాండ్లు, లెనిన్ పాల్గొన్నారు.



ఏర్పాట్లకు సంబంధించి సూచనలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



పూజలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, కుటుంబ సభ్యులు



పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో నవదుర్గా మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

తాంసి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ, శారదాదేవి మండపాల వద్ద పూజలను నిర్వహిస్తున్నారు. మంగళవారం దేవి మండపాల వద్ద నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో దుర్గాదేవి పల్లకి శోభాయాత్రను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శోభాయాత్రలో పాల్గొని పల్లకిని మోశారు. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దనోర నుంచి ముత్నూర్‌కు పాదయాత్ర

ఇంద్రవెల్లి: మండలంలోని దనోర నుంచి ముత్నూర్ గ్రామంలోని దుర్గాదేవి ఆలయానికి భక్తులు మంగళవారం పాదయాత్రగా వెళ్లారు. పాదయాత్రలో భక్తిపాటలపై మహిళలు, యువతులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయానికి చేరుకుని అమ్మవారికి పూజలు చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

బోథ్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 98 లబ్ధిదారులకు రూ.98,11,368 విలువ గల చెక్కులు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 43 మంది లబ్ధిదారులకు రూ.12,54,000ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని దుర్గామతకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అదేవిధంగా బాబెర తండాలో రూ. 10 లక్షలతో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. తర్వాత జగదాంబ ఆలయంలో పూజలు చేశారు.



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే

ఐటీఐ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



వేడుకల్లో ప్రిన్సిపాల్, విద్యార్థినులు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అంతకుముందు వర్క్‌షాప్‌లోని యంత్రాలకు ఆయుధ పూజ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్, సూపరింటెండెంట్ అశోక్, సిబ్బంది స్వప్న, ప్రశాంత్, రాజేష్, విక్రమ్, నవీద్, రాంచందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి రక్తదానం

ఆదిలాబాద్‌టౌన్: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆదిలాబాద్ మండలంలోని భీంసరి గ్రామానికి చెందిన తులసి గంగమ్మకు యువకుడు దత్తు రెడ్డి రక్తదానం చేశారు. రిమ్స్‌లో చికిత్స కోసం వచ్చిన బాధితురాలికి వైద్యులు బి పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబ సభ్యులకు సూచించారు. దీంతో వారు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డిని సంప్రదించగా, ఆయన జైనథ్ మండలంలోని కూర గ్రామానికి చెందిన గంగం దత్తు రెడ్డితో రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేయించారు. అత్యవసర సమయంలో స్పందించిన సామ రూపేష్‌రెడ్డితో పాటు యువకుడికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ అఖిల్‌తోపాటు కుటుంబ సభ్యులు వంశీ తదితరులు ఉన్నారు.



రక్తదానం చేస్తున్న దత్తురెడ్డి

నేడు మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో బంద్

ఆదిలాబాద్‌టౌన్: మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆదిలాబాద్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు మైనార్టీ సంఘాల నాయకుడు మౌలానా అబ్దుల్ అలీ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌లో గల నూర్‌మస్జిద్ వద్ద మతపెద్దలు, ఎంఐఎం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు, శాంతిభద్రతలను విఘాతం కల్పించేలా చూస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం జరిగే బంద్‌లో వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నేరడిగొండ: దేవీనవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని బుగ్గారంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చొరవతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయగా గ్రామస్తులు మంగళవారం ప్రారంభించారు. అలాగే నేరడిగొండ మండల కేంద్రంలోని శివాలయం వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా బుగ్గారం గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

తలమడుగు: సహకార సంఘాలను బలోపేతం చేయాలని నాబార్డ్ జీఎం స్వాతి అన్నారు. మండలంలోని సుంకిడి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్రిమార్ట్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘాలను అన్నిరంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏడు గ్రామాల్లో ఎరువులు, విత్తనాలు విక్రయిస్తామన్నారు. బరంపూర్ గ్రామంలో కొత్తగా పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేస్తామని సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి తెలిపారు. సహకార సంఘ చైర్మన్ దామోదర్ రెడ్డి సీఈవో శ్రీనివాస్ సాగర్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుంకిడిలో పరిశీలిస్తున్న నాబార్డ్ జీఎం స్వాతి

కార్యకర్తలకు అండగా ఉంటా

నేరడిగొండ: పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. మండలంలోని కొర్టికల్(బి) గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఇటీవల పార్టీ నాయకులకు ఇతర పార్టీ నాయకులతో జరిగిన వాగ్వాదంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ్‌సింగ్, పార్టీ నాయకుడు సాబ్లే కేవల్ సింగ్‌కు స్వల్ప గాయాలు కాగా, వారిని పరామర్శించారు. ఎంపీపీ సాబ్లే ప్రేమ్ సింగ్, ఆ పార్టీ మండల కన్వీనర్ సాబ్లే సంతోష్ సింగ్, నాయకులు ఉన్నారు.

హామీలు వెంటనే అమలు చేయాలి

ఎదులాపురం: ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, ఉపాధ్యక్షుడు బొజ్జ నారాయణ డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ'డీ'నుంచి బీసీ'ఏ'లోకి చేరుస్తామని చెప్పి ఇంతవరకు చేయలేదన్నారు. రాము, రవి, సలేంద్ర రాజు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

నేరడిగొండ: మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ధన్నూర్(డి) గ్రామంలో పర్యటించారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. తర్వాత బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్‌సింగ్, ప్రతాప్ సింగ్, మంగల్ సింగ్, శ్రీను, గోతి మేరబాన్, గులాబ్ సింగ్, కిషన్, గులాబ్ ఉన్నారు.

చిన్నారి నృత్య ప్రదర్శన



తల్లిదండ్రులతోపాటు ఇతీక్షను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఆదిలాబాద్: మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాహోర్ రేణుకామాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో జిల్లా కేంద్రంలోని బాల కేంద్రానికి చెందిన చిన్నారి ఇతీక్ష నృత్య ప్రదర్శన చేసింది. వేడుకల్లో భాగంగా మహిషాసురమర్దిని పాటపై కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి పలువురిని అలరించింది. నృత్య శిక్షకుడు, బాలకేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవి తదితరులు ప్రదర్శనను అభినందించారు. నిర్వాహకులు ఇతీక్షతోపాటు తల్లిదండ్రులు సృజన శ్రవణ్‌కుమార్‌లను సన్మానించారు.

ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాం



పూజలు చేస్తున్న ఆడె గజేందర్

బోథ్: మండలంలోని ధన్నూరు(బి) గ్రామంలోని కనకదుర్గా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గ్రామంలోని కనకదుర్గామాతకు మంగళవారం ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు ఆయన్ను సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి, వినయ్‌రెడ్డి, పోతరెడ్డి, ప్రఫుల్ చందర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, మల్లన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం

కైలాస్‌నగర్: మాల సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొప్పుల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా బొబ్బిలి సుధాకర్, కోశాధికారిగా గంపల ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా ఏరే సుధీర్, సంయుక్త కార్యదర్శిగా ముల్కల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. దాగిరి దయాకర్, నర్సయ్య, అడెల్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.



నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం

పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

ఎదులాపురం: తమ హక్కుల సాధనకు, సమస్యలు పరిష్కారానికి కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాలతోనే హక్కులు సాధించుకోవచ్చన్నారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు, నూతన సంఘాల ఏర్పాటు తదితరాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా నాయకులు గోవర్ధన్, సిర్ర దేవేందర్, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్.విలాస్